క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మంగళవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. పేపర్ మిల్లు గేట్ ఎదుటి ఏరియా, శ్రీరామ్ నగర్, బీవీఎం స్కూల్, లలిత నగర్ ఏరియాల్లో అంతరాయం కలుగుతుందన్నారు.

బ్రాహ్మణరేవు పరిశుభ్రం

కడియం: స్థానిక కెనాల్‌పై గల బ్రాహ్మణరేవును హిందూ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో సోమవారం శుభ్రం చేశారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని స్నానాలు ఆచరించేందుకు భక్తులు పెద్దఎత్తున ఈ రేవుకు వస్తారు. అలాగే దీపాలను వదులుతారు. ఈ నేపథ్యంలో రేవును శుభ్రం చేసినట్టు సమితి అధ్యక్షులు కందుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఉపసర్పంచ్ వెలుగుబంటి రఘురామ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిలుకూరి వెంకటేశ్వరరావు, బొమ్మిరెడ్డి వెంకట్రావు, డాక్టర్ దేవవరపు నీలకంఠరావు, బోణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అరెస్టు



నిందితురాలితో ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ రమణ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కాతేరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న భారతీనగర్‌కు చెందిన దడాల సోమాలమ్మను సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఈబీ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ తెలిపారు. ఆమె నుంచి 180 ఎంఎల్ 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విశాఖ ఉక్కు కోసం పోరాడదాం

ప్రకాశం నగర్: విశాఖ ఉక్కు కోసం యువత పెద్ద ఎత్తున పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కొత్తపేట నుంచి సీపీఐ జన చైతన్య యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కరపత్రాల పంపిణీ ద్వారా పాలకులు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ దోపిడీ సాగిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జ్యోతిరాజు, జట్ల సంఘం కమిటీ నాయకులు సురేష్ , సతీష్ , చంటి శ్రీను పాల్గొన్నారు.

23న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం సిటీ: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఈనెల 23న ఆంధ్రకేసరి డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత జడ్జి బి.సత్యనారాయణ, కమిటీ సభ్యులు వి.జనార్ధనరావు, ఎస్.హరిబాబు, ఆర్. సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికపై అవగాహన కల్పిస్తారన్నారు. అనంతరం మోరంపూడి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు.

కళ్లజోళ్ల పంపిణీ



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంబాలచెరువు: కలెక్టర్ డాక్టర్ మాధవీలత ఆధ్వర్యంలో గత నెలలో గవర్నమెంట్ స్కూళ్లలో పిల్లలకు పరీక్ష చేసి, అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ బి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. దీనిలో భాగంగా గాంధీపురం మున్సిపల్ హైస్కూల్లో 78 మంది పిల్లలకు వీటిని అందజేశామన్నారు. పిల్లలకు కంటికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఏ.లావణ్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్లు బీవీ.శివకుమార్, డి.సాంబయ్య, స్కూల్ హెచ్ఎం ఆర్.సన్యాసిరావు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రకు సన్నద్ధం కావాలి

కడియం: త్వరలో జరగబోయే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సన్నద్ధం కావాలని ఎంఈవో వి.లజపతిరాయ్ సూచించారు. ఈ మేరకు సోమవారం కడియం ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోటీల వివరాలను తెలియజేశారు. మండల క్రీడా నిర్వహణాధికారి ఎం.డేవిడ్, వివిధ పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ



పుష్కరాలరేవులో భక్తుల పూజలు



దీప దానం చేస్తున్న మహిళ



కడియపులంకలో అనంతేశ్వరునికి క్షీరాభిషేకం



ఉమామార్కండేయేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

- శివాలయాలకి పోటెత్తిన భక్తులు
- తొలి సోమవారం ప్రత్యేక పూజలు
- గోదావరిలో దీపాలు వదిలిన మహిళలు

సీటీఆర్ఐ: శివకేశవులకు ప్రీతికరమైన కార్తిక మాసంలో తొలి సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే అన్ని ప్రధాన గోదావరి స్నానఘట్టాలు భక్తులతో కిటకిటలాడాయి. పుణ్యస్నానాలు చేసిన భక్తులు పుష్కలరావు మెట్లపై దీపాలు వెలిగించి గోదావరి జలాలలోకి వదిలారు. గోదావరి గట్టున ఉన్న ఉమా మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక హారతులు, పూజలు జరిపారు. ఉమా కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామికి అభిషేకాలు, భువనేశ్వరీదేవికి కుంకుమార్చనలు చేశారు. శృంగేరీ శారద శంకరమఠంలో చంద్రమౌళీశ్వరునికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. టి.నగర్‌లోని విశ్వేశ్వర స్వామి ఆలయం, జాంపేట ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగిన రుద్రాభిషేకాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కడియం: మండల కేంద్రమైన కడియంలోని భ్రమరాంబికా మల్లేశ్వరస్వామి, వేమగిరి శివాలయం, కడియపులంకలోని అపర్ణా సమేత అనంతేశ్వరాలయం, వీరవరం సోమేశ్వరాలయం, దుళ్లలోని అగస్త్యేశ్వరాలయం, మురమండ సోమేశ్వరుని ఆలయం, జేగురుపాడు నగరేశ్వరస్వామి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.కడియపులంక అనంతేశ్వరాలయానికి భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

సాహిత్యంతోనే మనిషి మనుగడ



లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న అరసం నాయకులు

సీటీఆర్ఐ: సాహిత్యం లేనిదే మనిషి మనుగడ లేదని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల రాజమహేంద్రి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం అరసం జిల్లా శాఖ, రాజమహేంద్రి డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో పెనుగొండ లక్ష్మీనారాయణకు సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని కృషి చేశారన్నారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివ ప్రసాద్‌లను రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి, ఏపీ విశ్రాంత పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. సభాధ్యక్షులుగా రాజమహేంద్రి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సత్య సౌందర్య వ్యవహరించారు. జిల్లా అరసం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు స్వాగతం పలికారు.

గోదావరి ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు

- భక్తుల కోసం వసతుల కల్పన
- ఎంపీ భరత్ రామ్



ఘాట్లను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: కార్తిక మాసం సందర్భంగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆయన సోమవారం నగరంలోని పలు ఘాట్లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుణ్యస్నానాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించామన్నారు. ప్రధానంగా భద్రతా చర్యలు, మరుగు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. గజ ఈతగాళ్లు, శానిటేషన్, బోట్లు, నదిలో భక్తుల రక్షణ కోసం రోప్ సెక్యూరిటీ, పోలీసులు, నగర పాలక సిబ్బంది, శానిటరీ సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాశీలో మాదిరిగా గోదావరి ఘాట్లను అన్నింటినీ ఏకం చేసే ఆలోచన కూడా ఉందన్నారు. కోటిలింగాల ఘాట్ నుంచి పుష్కర ఘాట్ వరకూ అన్ని ఘాట్లను కలిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. అలాగే గోదావరి గట్టున నిర్మిస్తున్న పూలే అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు, రాళ్లబండి మ్యూజియం భవన నిర్మాణ పనుల పురోగతిని ఎంపీ భరత్‌రామ్ పరిశీలించారు. ఆయన వెంట పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ

కడియం: మండలంలోని బుర్రిలంక గ్రామం అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. వేల మంది మాలధారుల అయ్యప్ప శరణుఘోషతో ఆధ్యాత్మికత నెలకొంది. తాడాల వీరవెంకట్రావు గురుస్వామి ఆధ్వర్యంలో కొత్తపల్లి గణేష్, శివాజీ, మూర్తి సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో విశేష సంఖ్యలో గ్రామస్తులు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు. గణపతి హోమం, గ్రామోత్సవం, ఆరాట్టుత్సవం, లక్ష బిల్వార్చన, పడిపూజ నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఆయా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం విశేషం. కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన చండామేళం, కాంతారా వేషధారణలు, స్వామిని అశ్వరథంపై ఊరేగింపు, కేరళ తరహాలోనే జరిగిన ఆరాట్టు ఉత్సవాలను ఆసక్తిగా తిలకించారు. హైదరాబాదు నుంచి వచ్చిన బ్రహ్మశ్రీ వెంకటేష్‌శర్మ కేరళ తాంత్రిక విధానంలో పడిపూజ చేయించారు. అలాగే భక్తి ప్రవచనాలు, భజన గీతాలు ఆకట్టుకున్నాయి.



కార్యక్రమంలో పాల్గొన్న జక్కంపూడి రాజా, గణేష్



పడిపూజకు తరలివచ్చిన అయ్యప్ప మాలధారులు

దర్శించుకున్న ప్రముఖులు

అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ కేంద్రపాలక మండలి సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ దంపతులు దర్శించుకున్నారు. కడియం మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి కూడా భారీ ఎత్తున అయ్యప్ప మాలధారులు హాజరయ్యారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

సీటీఆర్ఐ: ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కోనేరు రంగారావు కమిటీ (కేఆర్‌సీ) డివిజన్ తహసీల్దార్ డి.సుగుణ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డు, పింఛన్, రెవెన్యూ, శానిటేషన్ తదితర అంశాలకు సంబంధించి నలుగురు నుంచి అర్జీలు అందజేశారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి జీఏఎల్ఎస్ దేవి తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ సుగుణ

సమస్యలకు జవాబుదారీ పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ: ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు జవాబుదారీ పరిష్కారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి 24 అర్జీలను స్వీకరించామన్నారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఈ పాండురంగారావు పాల్గొన్నారు.

24 నుంచి ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం

సీటీఆర్ఐ: ఏవీ అప్పారావు రోడ్డులోని బాబానగర్ 6వ వీధిలో ఉన్న బ్రహ్మ కుమారీస్ రాజయోగ శిక్షణ కేంద్రంలో ఈనెల 24వ తేదీ నుంచి భక్తుల దర్శనం కోసం ద్వాదశ (12) జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేస్తున్నట్టు దివ్య ప్రకాశభవన్ నిర్వాహకురాలు బీకే సత్యవాణి తెలిపారు. ఆరోజు సాయంత్రం ఆరు గంటల నుంచి 27వ తేదీ రాత్రి వరకూ ఈ జ్యోతిర్లింగాల దర్శనం ఉంటుందన్నారు. 24న ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం, 25న చైతన్య దేవతల ప్రదర్శన, 26న దీపోత్సవం, 27న రుద్ర జ్ఞాన యజ్ఞం (యాగం), సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆ కార్యక్రమాలన్నీ ఆయా రోజుల్లో ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి జరుగుతాయని వివరించారు.

లాభాల బాటలో సహకార సంఘాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాష్ట్రంలో ఎంప్లాయిస్ సహకార సంఘాలు 90 శాతం లాభాల బాటలో నడుస్తున్నాయని, అదేబాటలో ది ఎంఆర్‌టీ ఎంప్లాయిస్ సొసైటీ పయనిస్తోందని రామదాసు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ వి.శ్రీనివాస్ అన్నారు. ది ఎంఆర్‌టీటీ ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ డివిజన్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ రి.నెం.డ-1644 ఆవరణలో సహకార వారోత్సవాల ముగింపు వేడుకలు నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు సీహెచ్ బుచ్చిబాబు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో శ్రీనివాస్ సహకార జెండాను ఆవిష్కరించారు. ట్రెజరర్ వీవీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సహకార సంస్థలు ప్రజలకు చాలా అవసరమన్నారు. సంఘ డైరెక్టర్ కేటీ కిషోర్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (రి.నెం.1104) రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ జల్లి నరేష్, తెలుగునాడు యూనియన్ రీజినల్ కార్యదర్శి రొంగల సత్యనారాయణ మాట్లాడారు.



సహకార జెండా ఆవిష్కరణలో పాల్గొన్న శ్రీనివాస్

పేదల ఇంటి ముంగిటకే పథకాలు



బొమ్మూరు రాఘవేంద్రనగర్ కాలనీలో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్న విష్ణుమూర్తి తదితరులు



ఆల్కాట్‌తోటలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర తదితరులు

- పారదర్శకంగా సీఎం జగన్ పాలన
- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో వైఎస్సార్ సీపీ నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మండల జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి అన్నారు. బొమ్మూరు గ్రామ సచివాలయం-3 పరిధిలోని రాఘవేంద్రనగర్ కాలనీలో సోమవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ ఆఫీసర్, ఈవోపీఆర్అండ్ఆర్డీ తాడికృష్ణ, తాటికొండ విష్ణులు సచివాలయ కన్వీనర్లు ఎలుగొండలక్ష్మి, ముద్దాల అను, మరడాపు శేఖర్‌తో కలిసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న బుక్‌లెట్‌ను విడుదల చేశారు. అలాగే సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, పార్టీ గ్రామ అధ్యక్షుడు యెనుముల త్యాగరాజు, మాజీ ఉప సర్పంచ్ దాకే శ్రీను, ఇతర సచివాలయ కన్వీనర్లు సద్గుణ రామారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, మత్సేటి శివ, తోడేటి రాజా, తోడేటి రాహుల్, కుడిపూడి వీరంశెట్టి, వల్లిశ్రీను, రాణి, పీవీ రమణ, పిల్లా బాబీ, ఎస్కే సమీరా పాల్గొన్నారు.

రూ.12.80 కోట్ల లబ్ధి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నగరపాలకసంస్థ పరిధిలోని 18వ డివిజన్ ఆల్కాట్‌తోట 45వ వార్డు సచివాలయం పరిధిలో ప్రజలకు నాలుగున్నరేళ్ల కాలంలో రూ.12.80 కోట్ల లబ్ధి చేకూరిందని రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర అన్నారు. సోమవారం సాయంత్రం ఆల్కాట్‌తోట వార్డు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన, డివిజన్‌ల జేసీఎస్ ఇన్‌చార్జి రాజమౌళి, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మింది నాగేంద్ర, నగరపాలకసంస్థ నోడల్ ఆఫీసర్ రాజకుమారి, సచివాలయ కన్వీనర్లతో కలిసి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఆల్కాట్‌తోట సచివాలయ కన్వీనర్లు అండాగ సత్యప్రియ, దమ్ము ప్రసాద్, షేక్ ఇమామ్ (బాబ్జీ), పడమటి నాగమణి, కామరాజు, ఇన్నీసుపేట కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణరాజు, డివిజన్ల నాయకులు రొంపిచర్ల రమేష్, బాబ్జిరెడ్డి, కృష్ణారెడ్డి, జువ్వల నాగిరెడ్డి, దోనేపాటి రాజేష్, నేతల రామచంద్రరావు, మండపాక సత్యనారాయణ పాల్గొన్నారు.

23లోపు క్షేత్రస్థాయి శిక్షణ పూర్తి చేయాలి



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): కులగణన, ఆడుదాం ఆంధ్ర, విక్షిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించి ఈనెల 23లోగా క్షేత్ర స్థాయి లో శిక్షణ తరగతులు పూర్తి చేయాలని కలెక్టర్ మాధవీలత స్పష్టం చేశారు. ఎన్నికలు, రెవెన్యూ కోర్టు డ్రాఫ్టింగ్, ఆడుదాం ఆంధ్ర, వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర, కులగణన, గృహ నిర్మాణం, రబీ వరి సేకరణ, ఉపాధి హామీపై జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్‌తో కలిసి సోమవారం సాయంత్రం మండల స్థాయి అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను అత్యంత ప్రోత్సాహం ఇస్తోందన్నారు. మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆడుదాం ఆంధ్ర క్రీడలలో విరివిగా విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. కుల సర్వే ప్రక్రియలో క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి, అధికారులకు మార్గదర్శకాలు ప్రకారం రానున్న రెండు రోజుల్లో మ్యాపింగ్ పూర్తి చేసి, తదుపరి శిక్షణ తరగతులను పూర్తి చేయాలన్నారు. త్వరలో ప్రారంభించనున్న వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రకు సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు మంగళవారం రాజమహేంద్రవరంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని తెలిపారు. రబీ సీజన్‌కు వర్షాభావ పరిస్థితుల వల్ల సాగునీటి లభ్యత లేదనే అపోహ ఉందని, అయితే ఇరిగేషన్, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఈ మేరకు ఎటువంటి ఇబ్బందులూ లేవని స్పష్టం చేశారు. సమావేశంలో టూరిజం ఆర్డీ వి.స్వామి నాయుడు, కేఆర్ఆర్ సీఎస్‌డీటీ కృష్ణ నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భాను ప్రకాష్, పి.సువర్ణ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక ఇన్నీస్‌పేట శాఖా గ్రంథాయంలో రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీల్లో విజేతలకు ఆయన, రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి బాబు, ప్రస్తుత అధ్యక్షుడు చలుమూరు సత్యనారాయణ, వ్యవస్థాపక కార్యదర్శి మతల రమేష్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు లైబ్రేరియన్ శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు.

▸▸ ఆల్కాట్‌తోట శాఖాగ్రంథాలయంలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మున్సిపల్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం సూరిబాబు, మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలస్కూలు హెచ్ఎం ఎంఎస్ జెన్సీ, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, విశ్రాంత రైల్వే ఉద్యోగి సత్యనారాయణలు చేతులమీదుగా బహుమతులను అందించారు. గ్రంథాలయాధికారి కొత్తపల్లి రమ్యశ్రీ పాల్గొన్నారు.



వివిధ పోటీల విజేతలతో డీఐ దిలీప్ కుమార్ తదితరులు

ప్రకాశం నగర్: దానవాయిపేట, మహిళా గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, విశ్రాంత తెలుగు పండిట్ ముంగండి సూర్య నారాయణ, ప్రముఖ న్యాయవాది పి.శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందజేసారు. లైబ్రేరియన్ అబ్బిరెడ్డి చంద్ర పద్మాదేవి తదితరులు పాల్గొన్నారు.

కడియం: స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సబ్ రిజిస్ట్రార్ రాయుడు వెంకట రామారావు చేతుల మీదుగా అక్షరాస్యతా దినోత్సవం, ర్యాలీ నిర్వహించారు. గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు తోరాటి వసంతరావు, ఎంఈవో వి.లజపతిరాయ్, డాక్టర్ విష్ణుప్రియ, గ్రంథాలయాధికారి శెట్టిపల్లి శ్రీదేవినిర్మల పాల్గొన్నారు.

విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలి

రాజమహేంద్రవరం రూరల్: బాలికలు క్రమశిక్షణతో మెలగాలని, వారి జీవితాన్ని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులపై ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. గురుకులం ప్రధానోపాధ్యాయురాలు ఏ.వాణి కుమారి, ధవళేశ్వరం ఎస్సై ఎం.కేశవరావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మేరీ లిడియా సుచిత్ర, .నాగదేవి పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ప్రత్యూష కుమారి